ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 01.11.2025 సమయం : 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. దేశం అభివృద్ధి రాష్ట్రాల అభివృద్ధితో ముడిపడి ఉందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు.
2. చత్తీస్ గడ్, హర్యానా, కర్ణాటక, కేరళ, మధ్యప్రదేశ్ రాష్ట్రాల అవతరణ దినోత్సవం సందర్భంగా ప్రధానమంత్రి శుభాకాంక్షలు తెలియచేశారు.
3. ఆసియాన్ తో సహకారం వల్ల ప్రాంతీయ స్థిరత్వం, శాంతి సాధిస్తామని రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ చెప్పారు.
4. ఉత్తర ప్రదేశ్ రాజధాని లక్నోని ఆహార వారసత్వ నగరంగా UNESO గుర్తించింది.

**FUR REV DAY PM CHHATTISGARH VISIT:**

ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఈరోజు చత్తీస్ గడ్ లో పర్యటిస్తున్నారు. ఛత్తీస్గఢ్లోని నయా రాయ్ పూర్ లో బ్రహ్మకుమారీస్ ఏర్పాటు చేసిన శాంతి శిఖర్ ను ప్రధానమంత్రి ఈరోజు ప్రారంభించారు. ఆధ్యాత్మిక అభ్యాసానికి శాంతికి, ధ్యానానికి అత్యాధునిక కేంద్రంగా శాంతి శిఖర్ ఏర్పాటైంది.

**(S/B - PRIME MINISTER)**

ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రధానమంత్రి... దేశం అభివృద్ధి రాష్ట్రాల అభివృద్ధితో ముడిపడి ఉందని అన్నారు. ఈ మంత్రాన్ని అనుసరించి ప్రభుత్వం భారతం అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దుతుందని ఆయన అన్నారు. దేశ నిర్మాణంలో బ్రహ్మా కుమారీస్ వంటి సంస్థలకు

చెప్పుకోదగ్గ పాత్ర ఉందని ఆయన అన్నారు. ఈ సంస్థ మాటలు తక్కువ ఆచరణ ఎక్కువ అనే సూత్రాన్ని నమ్ముకుని సేవ చేస్తోందని ప్రధానమంత్రి పేర్కొన్నారు. రానున్న కాలంలో ప్రపంచ శాంతి వైపు జరుగుతున్న అర్థవంతమైన ప్రయత్నాలకు శాంతి శిఖర్ కేంద్రం ఒక ప్రధాన వేదికగా ఆవిర్భవిస్తుందని ప్రధానమంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. అంతకుముందు ప్రధానమంత్రి నయా రాయ్ పూర్ లో శ్రీ సత్య సాయి సంజీవని ఆసుపత్రిని సందర్శించి దిల్ కి బాత్ కార్యక్రమం కింద దాదాపు రెండున్నర వేల మంది పిల్లలతో మాట్లాడారు. పుట్టుకతో గుండెజబ్బుతో బాధపడుతున్న పిల్లలకు ఈ ఆసుపత్రిలో ఉచితంగా విజయవంతంగా చికిత్స అందించారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి పిల్లలకు గిఫ్ట్ ఆఫ్ లైఫ్ సర్టిఫికెట్లను ప్రధానం చేశారు. రాయపూర్ లో చత్తీస్గఢ్ శాసనసభ నూతన భవనాన్ని ప్రధానమంత్రి ఈరోజు ప్రారంభించి మాజీ ప్రధాన మంత్రి భారతరత్న అటల్ బిహారీ వాజ్ పాయి విగ్రహాన్ని శాసనసభ ఆవరణలో ప్రారంభిస్తారు. షహీద్ వీరనారాయణ సింగ్ స్మారక చిహ్నాన్ని కూడా ఆయన ప్రారంభిస్తారు. గిరిజన స్వాతంత్ర సమరయోధుల మ్యూజియంను కూడా నయా రాయ్ పూర్ లో మోడీ ప్రారంభిస్తారు. అంతే కాకుండా ఛత్తీస్గఢ్ రాష్ట్రం ఏర్పాటై 25 సంవత్సరాలు గడిచిన సందర్భంగా రజతోత్సవానికి మోడీ హాజరవుతారు. ఈ సందర్భంగా 14 వేల కోట్ల రూపాయలు విలువ చేసే వివిధ అభివృద్ధి ప్రాజెక్ట్ లకు శంఖుస్థాపనలు , ప్రారంభోత్సవాలు చేస్తారు. రోడ్లు, పరిశ్రమలు, ఆరోగ్య సంరక్షణ, ఇంధన రంగంలో ఈ ప్రాజెక్టులు ఉన్నాయి.

**NSD**

**PM STATES FORMATION DAY**:

చత్తీస్గఢ్, హర్యానా, కర్ణాటక, కేరళ, మధ్యప్రదేశ్ మొదలైన రాష్ట్రాల అవతరణ దినోత్సవ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆయన రాష్ట్రాల ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. వరుసగా సోషల్ మీడియా పోస్టుల్లో నరేంద్ర మోడీ ఛత్తీస్గఢ్ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రగతికి సంబంధించి రాష్ట్రం ఎప్పటికప్పుడు నూతన మైలురాళ్ళను స్థాపిస్తుందని అన్నారు. రాష్ట్రంలో అనేక ప్రాంతాలు ఒకప్పుడు నక్సలైట్ ప్రాబల్యం ఉన్నచోట ఇప్పుడు ఇతర రాష్ట్రాలతో అభివృద్ధిలో పోటీపడుతున్నాయని అన్నారు.

హర్యానా చారిత్రాత్మక భూమి కూడా రైతు సోదరులు, సోదరీమణులు అవిశ్రాంతమైన శ్రమ కారణంగా దేశ అభివృద్ధికి తన వంతు కృషి అందిస్తోందని మన సైనికుల సాహసానికి కూడా హర్యానా ప్రతికనీ ఆయన పేర్కొన్నారు. కర్ణాటక ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ వివేకంతో కూడుకున్న ప్రగతికి కర్ణాటక ప్రతీక అని కన్నడ రాజ్యోత్సవ వేడుక కర్ణాటక విశిష్ట సంస్కృతిని గుర్తించడంతో పాటు సాహిత్యం, కళలు, సంగీతాన్ని కర్ణాటక ప్రజల శ్రమ గుణాన్ని గుర్తు చేసుకుంటుందని ప్రధానమంత్రి అన్నారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కూడా ఆంధ్రప్రదేశ్ , ఛత్తీస్గఢ్, హర్యానా , కర్ణాటక , కేరళ , లక్షద్వీప్ , మధ్యప్రదేశ్ , పంజాబ్ , పుదుచ్చేరి , రాష్ట్రాల అవతరణ దినోత్సవ సందర్భంగా ఈరోజు శుభాకాంక్షలు తెలియచేశారు.

**NSD**

**DAY-RAJNATH-ASEAN-MEETING**

ఆసియన్ కూటమితో తమ రక్షణ సహకారం ప్రాంతీయ స్థిరత్వం శాంతి సామర్థ్యాల పెంపుకి దోహదం చేస్తుందని భారత్ భావిస్తుందని రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ చెప్పారు. మలేషియాలోని కౌలాలంపూర్ లో 12వ ఆసియాన్ రక్షణ మంత్రుల అదనపు సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ రక్షణ మంత్రి... ఈ కూటమి మన దేశం అనుసరిస్తున్న యాక్ట్ ఈస్ట్ విధానంలో భాగమని హిందూ మహా సముద్రం, పసిఫిక్ సముద్ర దాస్యని కథలో అంతర్భాగమని చెప్పారు. భారత్ అనుసరిస్తున్న హిందూ మహాసముద్రం పసుపు భద్రత దర్శని కథ రక్షణ సహకారాన్ని ఆర్థిక అభివృద్ధికి సాంకేతిక పరిజ్ఞాన అభివృద్ధికి మానవ వనరుల పెంపునకు ముడిపెడుతుందని రక్షణ మంత్రి చెప్పారు.

**NSD**

**JAISHANKAR-UK**

భారత్, యునైటెడ్ కింగ్డమ్ ల మధ్య సంబంధాలు చారిత్రాత్మకంగా ఉన్న సంక్లిష్టత నుంచి బయటపడి చైతన్యవంతంగా భవిష్యత్ విముఖంగా ఉన్న భాగస్వామ్యంగా ఆవిర్భవించాయని విదేశీ వ్యవహారాల మంత్రి డాక్టర్ జై శంకర్ అన్నారు. నిన్న దేశ రాజధానిలో యునైటెడ్ కింగ్డమ్ జాతీయ దినోత్సవాలు సందర్భంగా మాట్లాడుతూ డాక్టర్ జై శంకర్... రెండు దేశాలు

సాంకేతిక, భద్రత పథకం కింద తమ సహకారాన్ని విస్తరించడంతో పాటు కనెక్టివిటీ, కృత్రిమ మేధస్సు, క్రిటికల్ మినరల్స్ రంగాల్లో కూడా తమ సహకారాన్ని మరింతగా పెంపొందించాయని చెప్పారు.

**NSD**

**REV. UNESCO – LUCKNOW**:

ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నోని ఆహార వారసత్వ నగరంగా యునెస్కో గుర్తించింది సంస్కృతి పర్యటక శాఖల కేంద్రమంత్రి గజేంద్ర సింగ్ సోషల్ మీడియాలో ఈ విషయం తెలియజేస్తూ లక్నోకు భౌగోళికంగా ఉన్న పరువు ప్రతిష్టలను ఈ గుర్తింపు ఇనుమడించినట్లు అయిందని అన్నారు. ఆహారానికి సంస్కృతికి గమ్యంగా లక్నో దీంతో ఆవిర్భావస్తుందని పర్యాటకం ప్రోత్సహించేందుకు సంస్కృతి చోదక శక్తిగా ఆర్థిక పెరుగుదల సాధించేందుకు వారసత్వ పరిరక్షణ అంతర్జాతీయ సహకారానికి ఈ గుర్తింపు దోహదం చేస్తుందని సంస్కృతిక శాఖ మంత్రి పేరు కొన్నారు.

**NSD**

**FUR REV DAY PM CHHATTISGARH VISIT**

Prime Minister Narendra Modi today inaugurated the Shanti Shikhar of the Brahma Kumaris in Naya Raipur during his visit to Chhattisgarh. The centre is a modern hub for spiritual learning, peace and meditation. Speaking on the occasion, the Prime Minister said that the development of the nation is linked to the development of its states. He added that guided by this mantra, the government is committed to making India a developed nation. The Prime Minister stated that organisations like the Brahma Kumaris have a significant role in this endeavour.

**[S/B - PM ON SHANTI SHIKHAR ACADEMY - 25 SECS]**

Earlier, the Prime Minister visited the Shri Sathya Sai Sanjeevani Hospital in Naya Raipur, where he interacted with nearly two-and-a-half thousand children under the "Dil Ki Baat" programme. These children, suffering from congenital heart diseases, have received free and successful

treatment at the hospital. On this occasion, the Prime Minister presented "Gift of Life" certificates to the children. During his stay in Raipur today, the Prime Minister will also inaugurate the new building of the Chhattisgarh Legislative Assembly and unveil the statue of former Prime Minister and Bharat Ratna Atal Bihari Vajpayee in its premises.

**DAY-RAJNATH-ASEAN-MEETING**

Defence Minister Rajnath Singh today stated that India views its defence cooperation with ASEAN and Plus countries as a contribution to regional peace, stability, and capacity-building. Mr. Singh was speaking at the 12th ASEAN Defence Ministers' Meeting-Plus (ADMM-Plus) in Kuala Lumpur, Malaysia. He emphasized that the ADMM-Plus is an integral part of India's 'Act East Policy' and its broader Indo-Pacific vision. The Defence Minister also highlighted that India's Indo-Pacific security vision connects defence cooperation with economic development, technology sharing, and human resource advancement. He added that the strong connection between security, growth, and sustainability reflects the true spirit of the partnership between India and ASEAN.

**[S/B -RAJ NATH - 23 SECS]**

**SHUKLA DP-I 01.11.2025**

**PM STATES FORMATION DAY**

Prime Minister Narendra Modi has extended his greetings to the people of Chhattisgarh, Haryana, Karnataka, Kerala, and Madhya Pradesh on their Formation Day today. In a series of social media posts, Mr Modi, while wishing the people of Chhattisgarh said, the state engaged in setting ever-new benchmarks of progress. He added that many areas in the state, which were once affected by Naxalism, are now competing in development.

Mr Modi added that the historic land of Haryana has been an example for the entire country due to the tireless hard work of the farmer brothers and sisters, the unparalleled valor of our soldiers, and the remarkable performance of our youth.

The Prime Minister, while extending his greetings to the people of Karnataka, said that the state embodies the spirit of progress rooted in wisdom. He also said that Kannada Rajyotsava celebrates the outstanding culture of Karnataka, reflected in its literature, art, music as well as the

excellence and industrious nature of the people of Karnataka.

Wishing the people of Kerala on Kerala Piravi, Mr Modi highlighted that the state’s scenic landscapes and centuries-old heritage reflect India’s vibrant cultural grandeur. He added that Kerala is a state whose people have been excelling in diverse sectors globally and have distinguished themselves for their creativity as well as innovation.

The Prime Minister further said that Madhya Pradesh, nestled in the heart of the country, is today infusing a new pace of progress in every sector by prioritizing the aspirations of every individual. He also expressed confidence that the talented and hardworking people of the state will play an invaluable role in fulfilling the resolve for a developed India.

**BHANU/1035**

**PREZ-STATE-FORMATION-DAYS**

President Droupadi Murmu and Prime Minister Narendra Modi have extended warm greetings to the people of Andhra Pradesh, Chhattisgarh, Haryana, Karnataka, Kerala, Lakshadweep, Madhya Pradesh, Punjab, and Puducherry on their Formation Day today. In a social media post, President Murmu said that each of these regions has made remarkable contributions to the country's progress.

**JAISHANKAR-UK**

External Affairs Minister Dr S Jaishankar has said that India-UK ties have evolved from a complicated historical association to a dynamic and forward-looking partnership. In his remarks during the UK National Day celebrations in the national capital yesterday, Dr Jaishankar highlighted that both nations have not only expanded cooperation under the Technology Security Initiative, but also deepened it with regard to connectivity, AI and critical minerals.

**UNESCO**

Lucknow has been added to the list of UNESCO creative cities for its rich and diverse culinary heritage. The city has been recognised in the category of Gastronomy at the 43rd session of its General Conference in Samarkand, Uzbekistan. The designation places Lucknow among 70 gastronomy cities

worldwide and makes it the second Indian city to win the title after Hyderabad. Tourism and Culture Minister of Uttar Pradesh Jaiveer Singh has welcomed the move.